ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 290 | పేజీలు: 5 | వెల: రూ.3/- | సోమవారం 27 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు

### జెండా ఆవిష్కరించిన గవర్నర్

**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం):** తెలంగాణవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు.. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. "వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక. 25 లక్షల మందికిపైగా రైతుల రుణమాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం. సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం. 2024 వానా కాలంలో 1.59 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశాం. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు రూ.4,500 కోట్లు ఆదా అయ్యింది. 50 లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి అందిస్తున్నాం. యువత సాధికారత కోసం యంగ్‌ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తోంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం" అని గవర్నర్ వెల్లడించారు.



# ఢిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి





**న్యూఢిల్లీ, జనవరి 26 (ప్రభాత ఉదయం):** గణతంత్ర వేడుకల సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరిం చారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శించారు.

### సైనిక అమరవీరులకు మోదీ నివాళి

76వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళి అర్పించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధదళాల అధిపతులతో కలిసి ఇండియా గేట్ సమీపంలోని జాతీయ యుద్ధస్మారకం వద్దకు చేరుకున్న ప్రధాని మోదీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతం పలికారు. అమరవీరుల స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ప్రధాని మోదీ ఆ తర్వాత సైనికవందనం స్వీకరించారు. అమరులకు రెండునిమిషాలు మౌనం పాటించారు. సందర్శకుల పుస్తకంలో సంతకం చేసిన అనంతరం ప్రధాని మోదీ కర్తవ్యపథ్‌కు చేరుకున్నారు.

### మహానుభావులకు శిరస్సు వంచి ప్రణామం

అంతకుముందు దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మోదీ. మన ప్రయాణం ప్రజాస్వామ్య పద్ధతిలో, గౌరవంగా, ఐక్యంగా సాగేలా రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులకు శిరస్సు వంచి ప్రణామం చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ ఆశయాల పరిరక్షణకు, బలమైన, సుసంపన్న భారతావనిని నిర్మించే దిశగా జరుగుతున్న ప్రయత్నాలను ఈ వేడుక బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## తెలంగాణ రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'

### హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.





## వరంగల్-ఖమ్మం హైవేపై ఘోర ప్రమాదం

### నలుగురు మృతి

**వరంగల్, జనవరి 26 (ప్రభాత ఉదయం):** వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అధిక వేగంతో ఉన్న లారీ అదుపు తప్పి ఆటోలపై పడిపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. వివరాల ప్రకారం.. ఖిల్లా వరంగల్ మామునూరు నాలుగో బెటాలియన్ సమీపంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇనుప స్తంభాల లోడుతో వెళుతున్న లారీ బోల్తా పడింది. ఈ సందర్భంగా రెండు ఆటోలపై లారీ పడిపో వడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు మృతిచెందారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతిచెందిన వారిలో ముగ్గురు మహిళలు, ఓ బాలుడు ఉన్నారు. అయితే, లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని స్థానికులు చెబుతున్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం

### ప్రజా పాలనలో మరో ముందడుగు
### రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించారు సీఎం రేవంత్‌రెడ్డి



**నారాయణపేట జనవరి 26 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో మరో ముందడుగు వేస్తూ ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. కోస్గి మండలం చంద్రవంచలో జరిగిన కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభిస్తూ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం చూస్తున్నారు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉంది. రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసింది.. దేశమంతట రైతులకు రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే"


### రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోంది: సీఎం రేవంత్‌రెడ్డి

"అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారు. ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకూ రుణమాఫీ చేశాం. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేశాం. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచాం. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున ఇస్తున్నాం. ఇవాళ ఆదివారం కాబట్టి, రైతు భరోసా డబ్బులు జమకావు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅవుతాయి. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తీసుకువచ్చాం. ఈ పథకం కింద రూ.12వేలు ఇస్తున్నాం. గడిచిన పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదు. గ్రామాల్లో ఎవరికైనా రెండు పడకల గది ఇల్లు వచ్చిందా? పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తాం. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. గతంలో ఏదైనా కావాలంటే, ఎవరైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోంది" "ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ చెప్పారు.. ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా.. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష

..మిగతా 2లో

## హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్నిప్రమాదం

### మంటల్లో బోట్లు



**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం):** గణతంత్ర దినోత్సవాల వేళ హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భరతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "భరతమాతకు మహా హారతి" కార్యక్రమంలో భాగంగా.. బాణాసంచా కాల్చారు. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్‌లోని రెండు బోట్లలో బాణాసంచా పేలి.. మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెండు బోట్లకు మంటలు అంటుకున్నాయి. ఒక్కసారిగా వ్యాపించిన మంటలతో 2 బోట్లు కాలిబూడిదవుతున్నాయి. ఈ ప్రమాదంలో బోట్లలో ఉన్న పలువురికి గాయాలైనట్టు తెలుస్తోంది. మిగతా వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## పార్కులో పచ్చదనంతో సంపూర్ణ ఆరోగ్యం: వైస్ చైర్మన్ బాబర్

**టీ పార్కును ప్రారంభించిన వైస్ చైర్మన్ బాబర్**

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి26(ప్రభాత ఉదయం)గద్వాల మున్సిపాలిటి పరిధిలోని 21 వ వార్డ్ నల్లకుంట ప్రైమరీ స్కూల్ సమీపంలో పట్టణ ప్రకృతిలో భాగంగా నిర్మించిన టీ - పార్కును ఆదివారం 21వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డితో కలిసి గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ ప్రారంభించారు.అదే విధంగా 21వ వార్డులో రూ.10లక్షల వ్యయంతో ఈదమ్మ దేవాలయం నుండి షాది ఖానా వరకు నూతన సిసి రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎన్ బి మురళి నరహరి శ్రీనివాసులు, విష్ణు ప్రియ దౌలు, టీ. శ్రీనివాసులు నాయకులు నరహరి హనుమంతయ్య, ధర్మ నాయుడు, శ్రీ రామ్ రెడ్డి, శంకర్ అశోక్, రషీద్ కాసిం మద్దిలేటి, భజంత్రీ బలరాం గుమ్మడం గోపాల్, బాలకృష్ణ, జనార్ధన్ , కాంట్రాక్టర్ వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఐ శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఈర్లదిన్నె మాజీ సర్పంచ్ చుక్క చిన్న ఆశి రెడ్డి

అమరచింత, జనవరి 26 (ప్రభాత ఉదయం) గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పథకం అందుకున్న ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ కు ఈర్లదిన్నె మాజీ సర్పంచ్ చుక్క చిన్న ఆశి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్గా శివకుమార్ సేవా దృక్పథం, ఆత్మీయపలకరింపుతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఆత్మకూర్ ప్రజలలో ఆత్మీయ అభిమానమును సంపాదించుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ భవిష్యత్తులో మరిన్ని సేవా పథకాలు అందుకోవాలని ఆకాంక్షించారు.




ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న ఆత్మకూరు సిఐ శివకుమార్ కు అభినందనలు



అత్తాపూర్ ఇందిరాగాంధీ ప్లే గ్రౌండ్‌లో జాతీయ జెండా ఎగురవేసిన ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి

## అత్తాపూర్‌లో జాతీయ జెండా ఎగురవేసిన ఇన్స్పెక్టర్ వెంకట్రాంరెడ్డి

రాజేంద్రనగర్, జనవరి 26(ప్రభాత ఉదయం)అత్తాపూర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ ప్లే గ్రౌండ్ లో 76వ ఘనతంత్ర దినోత్సవం వేడుకలు స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అత్తాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమం ఎస్సైలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం భాస్కర్ గౌడ్ , ఎం గోవర్ధన్ రెడ్డి , నాగరాజు , బోయ రమేష్ , రవి గౌడ్ , మధు బాబు , రవీందర్ , మహేష్ , రమాదేవి , భీమన్న , కన్నయ్య,శ్రీపాల్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న కొమ్ము భరత్ భూషణ్, సబిరెడ్డి నారాయణమ్మ వెంకట్ రెడ్డి,పాపయ్య గారి నవీన్ కుమార్ రెడ్డి లు

## అభివృద్ధిలో రాజకీయం చేయటం సరైనది కాదు

**కొత్తకోట మున్సిపల్ కమిషనర్ కొమ్ము భరత్ భూషణ్**

**కాంగ్రెస్ నాయకుల్లారా... అధికార అహంకారాన్ని వీడండి**

కొత్తకోట, జనవరి 26(ప్రభాత ఉదయం) ప్రజలు ఎంతో ఆశించి గెలిపించిన నాయకులు అభివృద్ధిలో రాజకీయాలు చేయటం సరి అయినది కాదని భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్, సబిరెడ్డి నారాయణమ్మ వెంకట్ రెడ్డి, పాపయ్య గారి నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట పట్టణ కాంగ్రెస్ నాయకులు అధికారం లేనప్పుడు, అప్పటి అధికార బిఆర్ఎస్ కు అడుగులకు మడుగులొత్తి, అధికారం వచ్చిన తర్వాత అహంకారాన్ని ప్రదర్శిస్తూ, బిజెపి, బిఆర్ఎస్ లు ఒక్కటేనని విమర్శించడం హాస్యాస్పదన్నారు. 2019 మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు లోపాయి కారికంగా మద్దతు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారులి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా, అమాయకులను నిలబెట్టి వారి గెలుపుకు పనిచేయకుండా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పని చేసిన విషయం పట్టణంలోని రాజకీయ అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసన్నారు.కౌన్సిల్ ఏర్పడ్డప్పటినుండి బిఆర్ఎస్ అవలంబించిన తప్పుడు విధానాలపై ఇంటా, బయట బిజెపి అలుపెరుగని పోరాటం చేసిన విషయం కొత్తకోట ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. బిఆర్ఎస్ తప్పుడు విధానాలపై ఐదు సంవత్సరాల నుండి నోరు మెదపని కాంగ్రెస్ నేడు మాట్లాడడం చూస్తుంటే.... దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.రోడ్డు విస్తరణ విషయంలో, మునిసిపల్ కూల్చివేత విషయంలో, ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే విషయంలో అలుపెరుగని పోరాటం చేసింది ఒక్క బీజేపీ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఐదు సంవత్సరాల నుండి బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఏదైనా ఆందోళన కార్యక్రమం చేపట్టారా? ఆత్మ పరిశీలన చేసుకోండి. హామీలను అమలు చేయండి - కేంద్ర ప్రభుత్వ నిధులను వాడండని బిజెపి నాయకులు హితువు పలికారు. కేంద్ర ప్రభుత్వం పట్టణ అభివృద్ధికై, 16%ష్ట్ర% ఫైనాన్స్ క్రింద కేటాయించిన కోట్లాది రూపాయల నిధులను వాడకుండా, అడ్డుకుంటున్నది దేవరకద్ర శాసనసభ్యులు కాదా? కేంద్ర ప్రభుత్వం లిఅమృత్ -2 కింద 14 కోట్ల 70 లక్షల రూపాయలు విడుదల చేస్తే, ఆ పనులను చేయకుండా అడ్డుకుంటున్నది దేవరకద్ర శాసనసభ్యులు కాదా? ఆయన ప్రశ్నించారు. మన మున్సిపాలిటీ తో పాటు నారాయణపేట, మక్తల్, అమరచింత, ఆత్మకూర్ మున్సిపాలిటీలో అమృత -2 పనులను అక్కడి ఎమ్మెల్యేలు ప్రారంభిస్తే, ఇక్కడి ఎమ్మెల్యే మాత్రం ఆ పనులను చేయకుండా అడ్డు తగులుతున్నది నిజం కాదా? తప్పుడు మార్గంలో పదవులు సంపాదించిన వారి నుండి మంచిని ఆశించలేమన్నారు. హామీలు అమలు చేయకుంటే ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతామని, అమలు అయ్యేటంతవరకు పోరాడుతామని, పట్టణ కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.

# జోగులాంబ గద్వాల్ జిల్లాలో సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి26(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం ధరూర్ మండలంలోని అల్వాల పాడు గ్రామం,కేటీ దొడ్డి మండలంలోని ఉమిత్యాల గ్రామం, గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామాల్లో గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ లాంఛనంగా ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ చేసిన పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,నిరంతర ప్రక్రియగా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన జరిపి అర్హులను గుర్తించిన మీదట ప్రజా పాలన గ్రామ సభలలో పేర్లు చదివి వినిపించి, గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారుల తుది జాబితా రూపొందించామని వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద మంజూరీలు పొందిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో రేపటి నుండి రూ. 6 వేలు చొప్పున నగదు జమ కానుందని తెలిపారు. రాష్ట్రంలో కూలి గుడిసె లేకుండా చేయాలని ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిందని, ఈ పథకం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ ప్రభుత్వం నాలుగు విడతలలో ఆన్ లైన్ విధానం ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఇదే విధంగా 12,000 మంజూరు చేస్తున్నట్లు వివరించారు. రేషన్ కార్డుల పంపిణీ విషయంలో, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా పొందిన వివరాల ఆధారంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకతను పాటిస్తుందని తెలిపారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు, 500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించడం ద్వారా రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలు అయినట్లు తెలిపారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పథకాలు అమలవుతున్నాయి, వాటిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పత్రములు అందజేయబడతాయని అన్నారు. రేపటి నుండి రైతులకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా కింద 6000 వారి ఖాతాల్లో జమ చేయబడతాయని తెలిపారు. ప్రభుత్వ నమోదు ప్రకారం ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందించబడుతుందని తెలిపారు. రేషన్ ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యములు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చుకోడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాలు సోమవారం నుండి అమలులోకి వస్తాయని అన్నారు. ప్రజలు ఎవరు ఇలాంటి అపోహాలు పెట్టుకోకండి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకు అర్హులైన వారికి అన్ని సంక్షేమ పథకాలను వర్తించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు, మండల ప్రత్యేక అధికారులు షకీలా భాను, గోవింద్ నాయక్ , అక్బర్ బాషా, రమేష్ బాబు, ఆయా మండలాల ఎంపీడీఓలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



అల్వాల్ పాడులో సంక్షేమ పథకాల మంజూరీ పత్రాలను లబ్దిదారులకు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే

# డాక్టర్ అంబేద్కర్ సూచించిన గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం


**మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి.. రామకృష్ణాపురంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**



చిన్నారులకు బహుమతులను ప్రధానం చేస్తున్న మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎం యుగంధర్ రెడ్డి



డాక్టర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి వాళ్ళ అర్పిస్తున్న మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్ రెడ్డి





గ్రామ పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండా ఎగరవేసిన గ్రామ నాయకులు

కొత్తకోట, జనవరి 26 (ప్రభాత ఉదయం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన ఆశయాలతో స్థానిక సంస్థల తోనే గ్రామాల అభివృద్ధి ముందుకు సాగుతుందని ఆ దిశలో తాము నిరంతరం గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని మాజీ పిఏసిఎస్ చైర్మన్, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం /కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసుకొని మహాత్మా గాంధీ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి గ్రామ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాములు, అంగన్వాడీ టీచర్ ఉలుపాల నిర్మల ,మైనార్టీ నాయకులు హబీబ్, గ్రామ పెద్దలు, నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండ



పట్టణ కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషిని, కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్




శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాకు వందనం స్వీకరిస్తున్న యాజమాన్యం

కొత్తకోట, జనవరి 26(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండ రెపరెపలాడింది.మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద..అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్పర్సన్ పొగాకు సుఖేషిణి విశ్వశ్వర్ మువ్వన్నెల జెండా ఎగురవేయగా..మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ పవన్ కుమార్ ,శాఖ గ్రంధాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఇంచార్జి లైబ్రరియన్ తాజొద్దీన్,ఐటిఐ కళాశాల వద్ద ప్రిన్సిపల్ జయప్రకాశ్ ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక మండలి సభ్యులతో పాటు..మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ ,మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వశ్వర్ , ఐటీఐ చైర్మన్ గంగాధర్,గ్రంధాలయ చైర్మన్ ఆంధ్రజ్యోతి రాములు నాయుడుతో పాటు వివిధ పార్టీల నేతలు..మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రజాసేవలో ఎంతో సంతృప్తి ఉంది

**కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్**

**ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేశాం**

**పదవి కాలం ముగిసిన సందర్భంగా పాలకమండలి సభ్యులకు ఘనంగా సన్మానం**

కొత్తకోట, జనవరి 26(ప్రభాత ఉదయం) మున్సిపల్ చైర్ పర్సన్ గా గత ఐదేళ్లలో ప్రజాసేవ చేసి ఎంతో సంతృప్తినిచ్చిందని కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్ అన్నారు. ఆదివారం కొత్తకోట పట్టణ మున్సిపాలిటీ పాలకమండలి సభ్యులు పదవీకాలం ముగిసిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుకేశిని విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం, ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్మించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు,కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములు యాదవ్, నారాయణమ్మ వెంకట్ రెడ్డి ,సంధ్యా మన్యం యాదవ్, సంధ్యా రవీందర్ రెడ్డి ,నవీన్ రెడ్డి, నాగన్న, తిరుపతయ్య ,భరత్ భూషణ్, మహేశ్వరి రాములు యాదవ్, రామ్మోహన్ రెడ్డి , పద్మ అయ్యన్న, కాజా మొయినుద్దీన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సుజాత అద్వాని శీను, మిస్బేక్, వసిన్ , తైసిన్ సుల్తానా షేక్ వసీం అలీ , పట్టణ అధ్యక్షులు ప్రసన్న లక్ష్మి బంగారయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ,వివిధ పార్టీల నాయకులు పెద్దలు పాల్గొన్నారు.



కొత్తకోట మున్సిపల్ చైర్మన్ గా పదవీకాలం ముగిసిన పొగాకు సుకేషిని విశ్వేశ్వర్‌ను కౌగిలించుకొని వీడ్కోలు కలుపుతున్న మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం


మొదటి పేజీ తరువాయి...

నాయకుడు సభకు రాని దుస్థితి. దీన్ని ఏమనాలి? ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే.. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించాను. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరులు ప్రజా సేవ చేస్తుంటే, ఏ పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు, అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా? కుటుంబమంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు" అని రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఐజ తహసీల్దార్ జ్యోతి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి26(ప్రభాత ఉదయం)గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఫరేడ్ గ్రౌండ్ లో అయిజ తహసిల్దార్ జ్యోతి ఆదివారం ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆమె వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ బిఎం సంతోష్ అయిజ తహసిల్దార్ జ్యోతి కి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు అమెను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ... తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసే ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని చెప్పారు.




రైతులకు రైతు భరోసా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్

**అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకం**

కొత్తకోట, జనవరి 26(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు మదనపురం మండలం దంతనూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయటానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు వెళ్తుందన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేస్తున్న మాజీ ఎంపీ అజీజ్ భాష

## పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

### సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ అజీజ్ పాషా

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బాలాపూర్, జనవరి 26(ప్రభాత ఉదయం) బాలాపూర్ మండలం లెనిన్ నగర్ లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ అజీజ్ పాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ కామ్రేడ్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి పాల్గొన్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో పాలకవర్గాలు రాజ్యాంగ ఫలాలను, కార్మికుల హక్కులను, శ్రామికుల హక్కులను, ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పక్కదోవ పట్టిస్తున్నారని అవినీతి నిరుద్యోగం నేటికీ నిర్మూలించలేకపోతున్నారని విమర్శించారు... నేటి పాలకవర్గాలు పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం పనిచేస్తూ దేశంలో అసమానతలను అసంతృప్తిని పెంచి పోషిస్తున్నారని కార్మికుల శ్రామికుల హక్కుల కోసం ప్రజా సమస్యలపై నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చేసే పోరాటాల ద్వారానే రాజ్యాంగ పరిరక్షణ శ్రమజీవుల హక్కులు కాపాడబడతాయని ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉత్సాహంతో నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి,జర్పుల శివ నాయక్, పిచ్చిరాజు, దేరంగుల శంకరయ్య, రమావత్ చత్రు నాయక్,జాజాల అంజయ్య, నరేందర్,జటావత్ రెడ్యా నాయక్, వడిత్య దత్తు నాయక్, బాలయ్య, ఎండి హుస్సేన్, సిహెచ్ శ్రీనివాస్, సిహెచ్ శేఖర్,మిరియాల లక్ష్మమ్మ, కృష్ణవేణి,స్వాతి, రఘు, జర్పుల క్రాంతి కిరణ్, ఉదయ్ కిరణ్, చరణ్ దీప్ నాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆదిత్య స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్ , జనవరి 26(ప్రభాత ఉదయం)భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ వి. నిరంజన్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్. జయప్రకాష్ లు డైరెక్టర్లు అనిత రామకృష్ణ, సూర్యనారాయణ , ప్రిన్సిపల్ ఎ.కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు పెప్సీ అంజయ్య, సరికొండ వెంకటేష్, కళ్లెం అంజయ్య, కొంపల్లి జగదీష్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగబద్ధంగా మనకు అందించిన హక్కులను పొందడంతో పాటు నిర్దేశించిన కర్తవ్యాలను ప్రతి ఒక్కరు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణగౌడ్, నాయకులు ఏ. మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, సానెం నర్సింగ్ గౌడ్, బి. రాజు, కుమార్ యాదవ్, డాక్టర్ కృష్ణ, తిరుమల వెంకటేష్ గౌడ్, సి .నారాయణ, కార్మిక సంఘాల నాయకులు జి. కురుమయ్య, జిఎం. గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.బి నగర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన నరేందర్ గౌడ్

శంషాబాద్, జనవరి 26( ప్రభాత ఉదయం) భారతదేశ 76వ గణతంత్ర వేడుకలను శంషాబాద్ పట్టణంలోని ఆర్ బి.నగర్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుగని నరేందర్ గౌడ్ సంక్షేమ సంఘం సభ్యులు. కాలనీ సభ్యుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వతంత్ర పోరాటంలో ప్రాణాలు అర్పించిన వారికి ఈ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఎంతోమంది త్యాగధనులు చేసిన త్యాగాలకు ప్రతిరూపమే దేశ స్వతంత్రం అని అన్నారు. వారు చేసిన త్యాగాల ఫలితంగానే భారతదేశం ఈరోజు అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులందరికీ ఎల్గని నరేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు. సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా కాలనీవాసులకు మిఠాయిలు పంచిపెట్టారు.



# గద్వాల జిల్లాలో ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవ సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



పరేడ్ గ్రౌండ్‌లో పతాకావిష్కరణ చేస్తున్న జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



గద్వాల మున్సిపాలిటి కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్‌కేశవ్



గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల



జిల్లా ఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు



గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



వ్యాసరచనలో పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి26(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పుర ప్రముఖులను, అధికార,అనధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద గొప్ప ప్రజాస్వామ్య దేశంగా రూపుదిద్దుకునేందుకు భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చి, భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిందని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, స్వతంత్ర సమరయోధులు, అమరవీరులు, రాజ్యాంగ నిర్మాతల కృషిని స్మరించి వారికి జోహార్లు అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన పథకం (అభయ హస్తం) ద్వారా పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఈ పథకం ద్వారా పేదరిక రేఖకు దిగువన ఉన్న వారు అన్ని పథకాల ప్రయోజనాలను పొందుతున్నారని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆడపడుచులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. జోగులాంబ గద్వాల జిల్లాలో 1కోటి 71లక్షల 19వేల 995 మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని, 54కోట్ల 79లక్షల 98వేల రూపాయలు లబ్ధి పొందారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు వైద్య పరిమితి □5 లక్షల నుంచి □10 లక్షలుగా పెంచడం జరిగిందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ పథకం ద్వారా 6,964 మందికి వైద్య సేవలు అందించడంతో పాటు, 17కోట్ల 12 లక్షల రూపాయలు వ్యయము చేయడము జరిగిందని అన్నారు. "రైతు పంట ఋణమాఫీ" పథకాన్ని 18.07.2024న ప్రారంభించి, జోగులాంబ గద్వాల జిల్లాలో 58,113 మంది రైతుల కోసం □513 కోట్లు ఋణమాఫీ చేసిందని తెలిపారు. ఈ క్రమంలో 26 జనవరి 2025 నుంచి "రైతు భరోసా" పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకం కింద పంట పెట్టుబడి సహాయం సంవత్సరానికి ఎకరాకు □12,000 పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10,393 మంది భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకానికి ఎంపిక చేయబడిందన్నారు. 2024-25 వానాకాలం సీజన్‌లో 71 కొనుగోలు కేంద్రాల ద్వారా 8,822 మంది రైతుల నుంచి 65,177 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి, 7,913 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 138కోట్ల 92లక్షల 40వేల రూపాయలను వారి జమ చేశామని,. క్వింటాల్‌కు □500 అదనపు బోనస్ కింద 6కోట్ల 11లక్షల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం 13,069 కుటుంబాలను సర్వే చేయగా, పేదవర్గాల సొంతింటి కల నెరవేర్చేందుకు "ఇందిరమ్మ ఇండ్లు" కార్యక్రమం ప్రారంభించాం. భద్రాద్రిలో శ్రీరాముని సన్నిధిలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 1,44,749 ఇళ్ల కోసం సర్వే పూర్తయిందని అన్నారు. అల్పాదాయ వర్గాల కోసం 2024 మార్చిలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ ఉచితంగా అందిస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాలో 6,17,059 కుటుంబాలకు 15కోట్ల 96 లక్షల 81వేల రూపాయలు సబ్సిడీ అందజేసామన్నారు. మహాలక్ష్మీ పథకం" కింద □500కే వంట గ్యాస్ అందించేందుకు 2024 ఫిబ్రవరి 27న ప్రారంభించి, జిల్లాలో 94,536 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం 5కోట్ల 69లక్షల 97వేల రూపాయలు సబ్సిడీ అందజేయడం జరిగింది. 2024 నవంబర్ 1 నుంచి మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ ఛార్జీలను అందిస్తోందని తెలిపారు. ప్రతి సోమవారం ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి, ప్రజల అర్జీలకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద జిల్లాలో 460 పాఠశాలలకు మౌలిక వసతుల అభివృద్ధి కోసం 9కోట్ల 16లక్షల రూపాయల నిధులు కేటాయించిందని అన్నారు. 330 పాఠశాలలో పనులు చేపట్టగా, ఇప్పటివరకు 241 పాఠశాలలో 5కోట్ల 54లక్షల 20వేల రూపాయలతో పనులు పూర్తి అయినవి,మిగిలిన పాఠశాలల్లో పనులు ప్రగతిలో ఉన్నాయని అన్నారు. జిల్లాలో 450 పాఠశాలల పారిశుద్ధ్య నిర్వహణకై 96లక్షల 33వేల రూపాయలను మంజూరు చేయడము జరిగిందన్నారు. సమగ్ర భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం"ను అమలు చేసిందని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుని, దీర్ఘకాలిక భూ సమస్యలకు పరిష్కారం చూపుతోందని అన్నారు. ఈ చట్టం ద్వారా వ్యవసాయ భూముల క్రయ, విక్రయ ప్రక్రియను సులభతరం చేస్తున్నామన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, పోలీసు శాఖ ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచి, క్రైమ్ నివారణకు కృషి చేస్తోంది. పోలీసుల సమర్థవంతమైన చర్యల వల్ల గ్రేవ్ కేసులు, హత్యలు, మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాసంక్షేమం ప్రతిపాదితంగా కొనసాగుతోందని అన్నారు. ప్రజల ఆలోచనలు, సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆహుతులను అలరింపజేశారు. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకొని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 25.45 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును అందజేశారు. తదనంతరం డీఆర్‌డీఏ, వ్యవసాయం, ఆరోగ్యం, ఐసిడీఎస్, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్, విద్యా తదితర వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు.ఐడీఓసీలో పతాకావిష్కరణ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు.
తర్వాత,విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ నర్సింగరావు(%ాదీ%) పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, వీరభద్రప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీజోగుళాంబ అమ్మ వారి సన్నిధిలో

## పోతుగడ్డ చిత్రం యూనిట్

### శ్రీబాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం చేసిన హీరోయిన్ విస్మయశ్రీ



బాల బ్రహ్మేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న హీరోయిన్ విస్మయశ్రీ ..



అభిమానులతో హీరోయిన్ విస్మయశ్రీ

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి26(ప్రభాత ఉదయం)ఈటివి విన్ నేత్రత్వంలో అనుపమ కోడూరి, శరత్ చంద్రా రెడ్డి - నిర్మించిన పోతుగడ్డ చిత్ర యూనిట్ బృందం ఆదివారం అలంపూర్ లోని శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రక్ష వీరం దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో అల్లంపూర్ చౌరస్తాకు చెందిన అలంపురం రవి ఎస్ఐగా ముఖ్య పాత్రలో పోషించారు. ఒక వైపున ప్రేమ యుద్ధం .. మరో వైపు రాజకీయ యుద్ధం అంటూ ట్రైలర్ తోనే ఆసక్తిని రేకెత్తించారు. ఈ మధ్య కాలంలో గ్రామీణ నేపథ్యంతో సాగే ఈ కథ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని దర్శకుడు రక్ష వీరం




తెలిపారు. చిత్రం పూర్తయిన సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందెందుకు వచ్చామని హీరోయిన్ విస్మయశ్రీ తెలిపారు. ఈ చిత్రంలో నాకు ఒక అవకాశం కల్పించిన దర్శకులు రక్షవీరంకు ఆలంపురం రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఈ సినిమాను విన్ ఆప్ లో స్ట్రీమింగ్ చేయనున్నామని అందరూ సబ్స్క్రైబ్ చేసుకుని వీక్షించాలని హీరో పృథ్వి దండమూడి అన్నారు. ప్రధాన పాత్రాల్లో ఆడుకాలం నరేన్, శత్రు, ప్రశాంత్ కార్తీ, వెంకీ లింగం, పురం రవి కుమార్ , మీర్తాజ్ సూర్య, మల్లిడి రవి నటించగా మార్కస్ సంగీతం, రాహుల్ శ్రీ వాత్సావ్ సినిమాటోగ్రఫీ, ఎస్ జె శివ కిరణ్ ఎడిటర్, పాటలు రెహ్మాన్ రచించారు.



## రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 26(నమస్తే ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ సమీపంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కార్యాలయం లో 76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులకు, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఏజెంట్లకు 76వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

శంషాబాద్, జనవరి 26( ప్రభాత ఉదయం) 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శంషాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మ%శీ%చర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా. రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ భూర్కుంట సతీష్ కుమార్, కౌన్సిలర్ కొనమొల్ల భారతమ్మ, పార్టీ నాయకులు కూచిరెడ్డి శంకర్ రెడ్డి, మంచర్ల శ్రీనివాస్, కోనమల్ల శ్రీనివాస్. దీపా మల్లేష్. వీరాచారి , రోల్లా రమేష్ గౌడ్, రాజు నాయక్, బాల్ రాజ్ గౌడ్, , అమరేందర్ చారి, పరంధాములు, గుంటి చరణ్, కుమ్మరి రాజు, మహేష్ యాదవ్, శ్రీశైలం, రాము నాయక్, వెంకటేష్, కావలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ గూడ పరిసరాలలో జాతీయ పతాకాలను ఎగుర వేసిన నాయకులు



హైదర్ గూడ ప్రధాన కూడలిలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి



శివానగర్ లో జెండా ఆవిష్కరించిన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కొలన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభు దాస్ తదితరులు



హైదర్ గూడ బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ వద్ద జెండా ఆవిష్కరించిన టీ టీడీపీ చేవెళ్ళ లోకసభ నియోజకవర్గం నాయకులు సోమవారం రాజ్ కుమార్, ఎం బాలసుబ్రమణ్యం తదితరులు



హైదర్ గూడ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఆవరణలో జెండా ఆవిష్కరించిన టీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు



16 షట్టర్ల వద్ద జెండా ఆవిష్కరించిన వనం నరసింహ మాదిగ

బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం) : ఐక్యమత్యమే మహాబలం అని ఎల్లప్పుడూ నిరూపిస్తారు హైదర్ గూడ కు చెందిన నాయకులు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలయినా, గణతంత్ర దినోత్సవాలు అయినా, వినాయక నవరాత్రి ఉ త్సవాలు అయినా అందరూ కలిసిమెలిసి చేసుకుంటారు. ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కూడా అన్ని పార్టీల నాయకులు కలిసి మెలిసి నిర్వహించుకున్నారు. మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీ శంకర్, హైదర్ గూడ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద టీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు, హైదర్ గూడ ప్రధాన కూడలి వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి , చౌదస్తాలో బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, పద్నాలుగు షట్టర్ల వద్ద ఎంఆర్ పీయస్ జాతీయ నాయకుడు వనం నరసింహ మాదిగ, బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ వద్ద తెలంగాణ తెలుగుదేశం చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నాయకులు సొమారం రాజ్ కుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు.



హైదర్ గూడ లక్ష్మీ రామ్ హారన్ అపార్ట్ మెంట్ ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## పౌర సమస్యల పరిష్కారానికి పెద్ద పీట: కె రవికుమార్

బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం): జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ ఆదివారం అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ లక్ష్మీరాం హరన్ అపార్ట్ మెంట్ ఆవరణలో గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వానికి పనులు చెల్లిస్తున్న పౌరులకు అన్ని రకాల ప్రాథమిక సదుపాయాలను కల్పించడానికి తమ యంత్రాంగం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని వెల్లడించారు. ఎల్ ఆర్ హెచ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాయి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏ ఎం హెచ్ ఓ రజనీకాంత్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధా రాణి, అపార్ట్ మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాబుల్ రెడ్డి నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగరవేసిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

రాజేంద్రనగర్, జనవరి 26(తర్వాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బాబుల్ రెడ్డి నగర్ లోని శివరామకృష్ణ యోగ కేంద్రం, విద్యానికేతన్ హై స్కూల్ జ్యోతి మాడల్ హై స్కూల్ లో జరిగిన గణతంత్ర వేడుకలకు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. మాజీ కౌన్సిలర్ వెంకటేష్ మాట్లాడుతూ ...మైలార్ దేవ్ పల్లివిజన్ లోని పాఠశాలలో స్కూల్ యాజమాన్యం మంచి బోధనలు చేపట్టాలని సూచించారు . ఈ కార్యక్రమంలో శర్మ జి గురవయ్య, ఆర్ వెంకటయ్య, సంతోష్ విజయ్ గోపాల్ నాయక్ జస్పాల్ సింగ్, కార్తీక్, శోబరం ,రిషి ,రామకృష్ణ, రెనాల్ట్ విద్యా నికేతన్ కరస్పాండెంట్ లక్ష్మణ్ , జ్యోతి మోడల్ హై స్కూల్ కరస్పాండ్ వెంకట్ చారి, మిగతా బస్తీ ప్రముఖులు నాయకులు యువకులు పాల్గొన్నారు



ఉప్పర్ పల్లి లోని టీడీపీ కార్యాలయంలో జెండా ఎగుర వేసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి



ఉప్పర్ పల్లిలో జెండా ఆవిష్కరించిన సామ ఇంద్రాపాల్ రెడ్డి



ఉప్పర్ పల్లి బీజేపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన యువ మొర్చా రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి







మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో జెండాలు ఎగురవేస్తున్న మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్



బుద్వేల్ లో జెండా ఆవిష్కరించిన అర్ దేవేందర్ గౌడ్, తదితరులు

# మైలార్ దేవుపల్లి డివిజన్‌లో జెండాలు ఎగురవేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



కాటేదాన్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



జెండా కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



జెండా ఆవిష్కరణలో తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, లక్ష్మి గుడా, ఆనంద్ నగర్, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ బాలాజీ నగర్ భావన రుషి కాలనీ లలో "76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జెండాలను ఎగురవేశారు. డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్ ఆధ్వర్యంలో కాటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన "గణతంత్ర దినోత్సవ వేడుకలలో" ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జాతీయ పథకాన్ని ఎగరవేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే గణతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం సాధించడానికి ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను సైతం అర్పించడం జరిగిందన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సి.బుచ్చి రెడ్డి, రావుల భాస్కర్, తలారి చిన్న, మన్మోహన్ రెడ్డి, పాండు యాదవ్, బబ్లు, ఎల్ వి రెడ్డి, గోవర్ధన్, పాండు, చందు నాయక్, సురేష్, ఎన్ను శంకర్ రెడ్డి, ఎన్ జగన్, కె .బాబు, ఉదుత లక్ష్మీ, అంజమ్మ, నందిని, వి . శ్రీనివాస్, ఎ .శివ, మజాహర్, షకీల్, రామ రావు, అదిముల శేఖర్, పాండు రంగా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి హర్షిత్ అమర్ అనిల్ రెడ్డి, బాలా కృష్ణ, సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.




బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో జాతీయ జెండా ఎగురవేస్తున్న బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు కోరని సదానందం

## స్వాతంత్ర ఫలాలు ప్రతి పేదవాడికి అందాలి

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కోరని సదానందం

రాజేంద్రనగర్, జనవరి 26(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ బద్వేలు బన్సీలాల్ నగర్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కోరని సదానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసిన సబ్ రిజిస్టర్ ఆకాంశెట్టి అరవింద్

రాజేంద్రనగర్, జనవరి 26(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సబ్ రిజిస్టర్ ఆకాంశెట్టి అరవింద్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ లు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేశం

## అందరు కలసి రావాలి: వేముల వెంకటేశం

బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం) : నవ జ్యోతి యూత్ క్లబ్ అభివృద్ధికి సభ్యులందరు సహకరించాలని క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేశం అన్నారు. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల వెంకటేశం మాట్లాడుతూ త్వరలోనే యూత్ క్లబ్ ఆవరణలో రెండు షట్టర్లను నిర్మించడానికి శ్రీకారం చుట్ట నున్నట్లు తెలిపారు. వచ్చే ఆగస్టులో తాలూకా లెవల్ లో నవ జ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్, పెద్దలు కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి.శ్రీ రాములు, జి. రాములు, ఎస్ జగదీశ్వర్, బి. పద్మారావు, పి. ఈశ్వర్, ఏ.భీమయ్య, దుంబాల ఉమా రెడ్డి, కణకమామిడి ప్రవీణ్ కుమార్, మంగళారం శ్రీనివాస్, ఎన్ వెంకటేశ్, పి. రవీందర్, ఎస్ గంగాధర్, ఎం వినయ్, ఎం ప్రవీణ్, శ్రీకాంత్, ఎస్ నరసింహ, వీర్లపల్లి నవీన్, డి. బాల్ రాజ్, వి. ప్రీతం కుమార్, పీర్లగూడెం జంగయ్య, ఎం కార్తీక్, సుశీల్, యశ్వంత్ , గట్టుపల్లి రవి, వేణు, కె. శంకర్ రావు, ఎన్ మధుకర్, బి. రాజ్ గోపాల్, కమల్ , ఈ ప్రసాద్, ఎం నిహాల్ తదితరులు పాల్గొన్నారు.



కోర్టులో జరిగిన వేలం పాట లో పందెం కోడి ని దక్కించుకున్న ఈ రామకృష్ణ

## కోర్టులో జరిగిన వేలం పాటలో పందెం కోడిని రూ.2300లకు దక్కించుకున్న ఇ రామక్రిష్ణ

బుద్వేల్, జనవరి26(ప్రభాత ఉదయం) : ఉప్పర్ పల్లి లో గల రాజేంద్రనగర్ 13వ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జరిగిన వేలం పాటలో ఓ పందెం కోడి ని గగన్ పహడ్ కు చెందిన బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇ.రామక్రిష్ణ రూ. 2300లకు దక్కించుకున్నాడు. ఎన్నో వేలం పాటలు జరుగుతుంటాయి. అయితే కోర్టులోనే "న్యామమూర్తి ముందు జరిగిన ఈ పందెం కోడి వేలం పాటలో కోడిని దక్కించుకున్న ఇ రామ క్రిష్ణను బంజరాహిల్స్ లోని పందెం కోళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. దీంతో ఈ విషయం బయటకు తెలిసింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన కోడి పందేలలో పోలీసులు పందెం రాయుళ్లతో పాటు ఓ 'కోడి ని స్వాధీనం చేసుకుని శనివారం కోర్టులో హాజరుపరిచారు. స్వాదీనం చేసుకున్న కోడి ని తిరిగి వారికి ఇవ్వకుండ న్యాయమూర్తి అంకిత్ సర్వ ఆధ్వర్యంలో వేలం చేశారు. ఆ సమయంలో కోర్టు ప్రాంగణంలో ఉన్న గగనెపహాడ్ కు చెందిన ఇ రామక్రిష్ణ ఆ కోడిని రూ. 2300లకు వేలం పాటలో తీసుకున్నారు. రూ.300ల నుంచి ప్రారంభమైన వేలు పాటలో పక్షులు అంటే ఇష్టం ఉన్న రామక్రిష్ణ రూ. 2300లు పెట్టి కోడిని తీసుకున్నాడు. కోడిని ఏం ఏం చేస్తావని అడిగితే వేలం పాటలో ఎవరైన కోడిని తీసుకుని చంపేసి తింటారేమోనని భయం వేసిందని, అందుకే తాను తీసుకున్నానన్నారు. నా స్నేహితుని కి ఫామ్ హౌజ్ ఉ ందని, అం దులో అనేక రకాల పక్షులు ఉన్నాయని, ఈ కోడిని కూడా అక్కడ వదిలి పెంచేలా చూస్తానన్నారు. దీని గురించి తెలుసుకున్న పలువురు రామక్రిష్ణ కు పక్షుల పట్ల ఉన్న ప్రేమను చూసి హర్షం వ్యక్తం చేయడమే కాకుండ అతన్ని అభినందనలతో ముంచెత్తారు.

# ఏడిఏ రెగ్యులర్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం) : 76 వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రాజేంద్రనగర్ లోని ఏడిఏ రెగ్యులర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఇన్చార్జి కవిత జాతీయ జెండా ఎగురవేశారు. ఈ వేడుకల్లో వ్యవసాయ శాఖ అధికారులు మాధవి,లతా పద్మ,కీర్తి,యాదయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

**రైతు వేదికలో జెండా ఆవిష్కరించిన ఏఈఓ విద్యా భారతి :**

రాజేంద్రనగర్ లోని రైతు వేదికలో గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రైతు వేదిక ఏఈఓ విద్యా భారతి పాల్గొని మువ్వన్నె ల జెండాను ఎగరవేశారు.

**వ్యవసాయ శాఖ క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర ఫోర్త్ క్లాస్ అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ :**

వ్యవసాయ శాఖ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన యూనియన్ నాయకులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగాధర్,గౌరవ అధ్యక్షులు ఖాదర్, యాదయ్య ముదిరాజ్,నాయక్,ధనరాజ్,హైదరాబాద్ అధ్యక్షుడు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.



నార్మ్ లో జెండా ఎగుర వేసిన యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ సి అగర్వాల్

## నార్మ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ సి అగర్వాల్

బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్ )లో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఎడ్యుకేషన్), నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ సి అగర్వాల్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్ సంస్థల అధిపతులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నార్మ్ ఇంచార్జీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం, వివేక్ పుర్వార్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య


## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం): భారత 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఆదివారం ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ లోని పరిపాలన భవనం లో జరిగిన వేడుకలలో ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహనీయుడు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ దార్శనికత కారణం గా ప్రపంచం లోనే అత్యుత్తమ రాజ్యాంగం మనకి లభించిందని ఉపకులపతి అభిప్రాయపడ్డారు. అటువంటి రాజ్యాంగం పైన అందరూ అవగాహన పెంచుకొని ఆ రాజ్యాంగం స్ఫూర్తి కి అనుగుణంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం లో ప్రతి ఒక్కరూ తమ బాధ్యత లని సక్రమంగా నిర్వర్తిస్తూ రైతాంగానికి సేవలు అందించాలని సూచించారు. రానున్న ఏళ్లలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని అత్యుత్తమ పది విశ్వ విద్యాలయాల్లో నిలపడానికి మనం అందరమూ కృషి చేయాలని ఉప కులపతి అల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో విశ్వవిద్యాలయ ఇంచార్జి రిజిస్ట్రార్ డి. శివాజి, విశ్వ విద్యాలయ ఉన్నత అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## అత్తాపూర్‌లోని ఢిల్లీ బచపన్ స్కూల్‌లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

రాజేంద్రనగర్ , జనవరి 26(ప్రభాత ఉదయం) అత్తాపూర్ లోని ఢిల్లీ బచపన్ స్కూల్ లో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. అత్యుత్సాహంగా పాల్గొన్న చిన్నారుల డాన్సుల తో పాటు హ్యాపీ రిపబ్లిక్ డే నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది. ప్రతి ఏడాది విద్యార్థులతో కలిసి గణతంత్ర దినోత్సవం వేడుకలను అత్యంత వినోదాత్మకంగా నిర్వహిస్తామని స్కూల్ యజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వనం శ్రీ రామ్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి, స్కూల్ టీచర్లు, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.



## నేడు కిస్మత్ పూర్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

బండ్లగూడ, జనవరి 26(ప్రభాత ఉదయం) కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వివిధ మరల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. డాన్ వేసుకో విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మై చల్ కాలనీ, వినాయక్ నగర్, డిడి కాలనీ, కాళీ మాత ఆలయం, ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మంచన్పల్లి ఎంక్లేవ్ , డిఫెన్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి నాలుగు గంటల వరకు ఆర్మీ నిర్మాణ, ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కి విల్లా, ఖాదర్ ఎన్నారై ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేశాం

**కార్పొరేటర్ బుర్ర భూపాల్ గౌడ్**



బండ్లగూడ భవాని కాలనీ గణేష్ మండపం వద్ద కాలనీవాసులతో కలిసి హైమాస్ట్ లైటును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భూపాల్ గౌడ్

బండ్లగూడ, జనవరి 26(ప్రభాత ఉదయం) ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేటర్ గా నిరంతరం అందుబాటులో ఉంటూ మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేశానని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ 8వ వార్డు కార్పొరేటర్ బుర్ర భూపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలో 8వ వార్డు నందుగల భవాని కాలనీలో గణేష్ మండపం వద్ద ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్ ను కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ బుర్ర భూపాల్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్పొరేటర్ బుర్ర భూపాల్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలు తనకు సేవ చేసే అవకాశం కల్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గత ఐదేళ్లలో డివిజన్లో అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాను అన్నారు. రాత్రి వేళల్లో ప్రజలు వెలుగుల కొరతతో ఇబ్బందులు పడకుండా ఈ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది కాలనీవాసుల భద్రత సౌకర్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గత ఐదేళ్లగా 8వ వార్డులో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. తాగునీరు,రోడ్లు, డ్రైనేజ్ సిస్టం, పారిశుద్ధ్యం , ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో ముందుకు వెళ్లామన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలో 8వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దే దిశగా నిరంతరం కృషి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కాలనీవాసులు కార్పొరేటర్‌ను అభినందిస్తూ, ఆయన చేసిన అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైదర్ గూడ గాంధీ విగ్రహం వద్ద పండుగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తన తండ్రి జ్ఞాపకార్థం గాంధీ విగ్రహం చుట్టూరా గ్రానైట్ వేయించిన మ్యాడం రామేశ్వరరావు**

**రామేశ్వర్ రావును సన్మానించిన బస్తీ వాసులు**



హైదర్ గూడ గాంధీ విగ్రహం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవం లో జెండా ఆవిష్కరించిన అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్ర సంగీత గౌరీ శంకర్, టీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు, వివిధ పార్టీల నాయకులు

బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం): తండ్రికి తగ్గ తనయుడు .....తండ్రి పేరు నిలబెట్టిన కుమారుడు ... అనే సామెతలను మనము తరచు వింటూనే ఉంటాం. అదే కోవ లోనికి చెందింది ఈ సంఘటన. గ్రామపంచాయతీలు ఏర్పడిన తొలి దినాలలో రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ గ్రామానికి 25 సంవత్సరాల పాటు సర్పంచ్ గా దివంగత మ్యాడం పురుషోత్తం పనిచేశారు . ఆ సమయంలో ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న ఆయన సోదరుడు దివంగత మ్యాడం గోపాలస్వామి తన స్వంత ఖర్చులతో జైపూర్ నుంచి తీసుకువచ్చిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని హైదర్ గూడ లో ప్రతిష్టించారు. ఆ రోజులలో హైదర్ గూడ లో గాంధీభవనం నిర్మాణం, ప్రజలకు మంచినీటి అవసరాలు తీర్చడానికి ఓ భావి, ఓపెన్ డ్రైనేజ్ సిస్టం, హైదర్ గూడ కు రహదారి ఏర్పాటు చేయడంలో సర్పంచ్ గా ఉన్న మ్యాడం పురుషోత్తం కు ఆయన సోదరుడు మ్యాడం గోపాలస్వామి ఎంతగానో సహకారం అందించారు.

**తండ్రి జ్ఞాపకాలను పదిలం చేస్తూ....**

తన తండ్రి మ్యాడం గోపాల స్వామి జ్ఞాపకార్థం ఆయన అప్పట్లో ఏర్పాటు చేయించిన మహాత్మా గాంధీ విగ్రహం చుట్టూ లక్ష 30 వేల రూపాయలు ఖర్చు చేసి అయన కుమారుడు, తెలంగాణ తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మ్యాడం రామేశ్వరరావు గ్రానైట్ వేయించారు.

**బస్తీ వాసుల ఆధ్వర్యంలో పండుగల**

**గణతంత్ర దినోత్సవ వేడుకలు**

మహాత్మా గాంధీ విగ్రహం చుట్టూరా గ్రానైట్ వేయించిన శుభ సందర్భంలో మ్యాడం రామేశ్వరరావు బస్తీ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను పిలిచి పండుగలా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొంద్ర సంగీత గౌరీశంకర్ చేతుల మీదుగా గాంధీ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఎగర వేయించారు . ఈ కార్యక్రమంలో గాంధీ విగ్రహం చుట్టూ గ్రానైట్ వేయించిన మ్యాడం రామేశ్వరావును బస్తీ పెద్దల సమక్షంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మ్యాడం అమరనాథ్, కొలన్ సుభాష్ రెడ్డి , మ్యాడం మధుసూదన్, ఎన్ మల్లారెడ్డి, వనం నరసింహ, సోమవారం రాజ్ కుమార్, ఎస్ మహేందర్ సిహెచ్ నరేందర్ రావు, బి జంగయ్య , కే కిరణ్ చారి, కే శివ , ఎస్ విజయ్ కుమార్, ఎస్ శేఖర్ రెడ్డి, ఏం నరసింహ, సోమారం రవీందర్, కొండమీది హరినాథ్, బి రమేష్, రావుల జంగయ్య, కాడేం సుధాకర్, కొంగల్ల బిక్షపతి, బర్ల మల్లారెడ్డి, వనం శ్రీరాములు , ప్రశాంత్ గౌడ్ , ఎం బాలసుబ్రమణ్యం, యు శ్రీకాంత్ , అశోక్, జి విష్ణువర్ధన్ రెడ్డి, కే లింగం కాకులారం కృష్ణ , ఎన్ విజయకుమార్, ఎం దామోదర్, కుమార్ , ఎం సుధాకర్ , ఏం నటరాజ్, ఎం అక్షయ్ కుమార్, ఎం ప్రీతం కుమార్, ఏ బాల్ రాజ్, కే కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.

## సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సాహెబ్ నగర్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు దినేష్ కుమార్

వనస్థలిపురం, జనవరి 26(ప్రభాత ఉదయం) వనస్థలిపురంలోని సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగారెడ్డి జిల్లాలోనే ప్రథమంగా ఉండాలని ఆ విధంగా విద్యార్థులు కృషి చేయాలని కోరారు. అంతకుముందు నిర్వహించిన ప్రభాత్ బేరి కార్యక్రమంలో స్థానిక ఎన్ ఎస్ యు ఐ నాయకులు వినయ్ పటేల్ , వారి మిత్ర బృందం 250 మీటర్ల జాతీయ పతాకాన్ని వీధుల గుండా సాహెబ్ నగర్ విద్యార్థులచే ప్రదర్శించారు . అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎ వి దినేష్ చేస్తున్న కార్యక్రమాల పట్ల అభినందించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి , ఏ ఏ పీ సీ చైర్మన్ మమత , పాఠశాలల ఉపాధ్యాయులు ,బస్తి ప్రజలు, యువజన సంఘాలు ,పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**ఆప్పారెడ్డి గూడెం మాధవి**

## రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం): రాజేంద్ర నగర్ డివిజన్ వార్డు కమిటీ మాజీ సభ్యురాలు అప్పారెడ్డి గూడెం మాధవి రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



శివరాంపల్లిలోని నైట్ షెల్టర్‌లో జాతీయ జెండా ఎగరవేసిన గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన జి.ఎల్.ఎస్ ఫౌండేషన్

శంషాబాద్,జనవరి 26( ప్రభాత ఉదయం) 72వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జి ఎల్ ఎస్ ( గుర్రంపల్లి లక్ష్మీ శ్రీనివాస్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ కుమారుడు దివంగత వినయ్ కుమార్ యాదవ్ జ్ఞాపకార్థం బహుమతులను అందజేశారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు గుర్రంపల్లి మనోజ్ కుమార్ యాదవ్. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోటేష్ గౌడ్ తో కలిసి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దాదాపుగా 25 సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సహించడం కోసం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గణతంత్ర వేడుకల్లో బహుమతులను అందజేయడం జరుగుతుందని మనోజ్ కుమార్ యాదవ్ తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించడం కోసం జి ఎల్ ఎస్ ఫౌండేషన్ కృత నిశ్చయంతో ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608